# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 17 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, బుధవారం.10 .12.2025 పేజీలు : 7 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి



## డిసెంబర్ 17న హైదరాబాద్ కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాక



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్**

తెలంగాణ : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ రానున్నారు. శీతాకాల విడిది కోసం డిసెంబర్ 17న వచ్చి 22 వరకు నగరంలోనే ఉంటారు. 18న బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారు. 19న రామోజీ ఫిల్మ్ సిటీలో నిర్వహించే కార్యక్రమంలో, 20న గచ్చిబౌలి శాంతి సరోవర్ గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. 21న అపాయింట్మెంట్ ఇచ్చిన ప్రముఖులను కలుసుకుని 22న ఢిల్లీకి తిరిగి వెళ్తారు.

## అనిల్ అంబానీ కుమారుడు అన్మోల్ అంబానీపై సి.బి ఐ కేసు.



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 9**

రూ.228 కోట్ల మేర బ్యాంకును మోసగించిన కేసులో FIR.. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ సంస్థపై యూనియన్ బ్యాంకు ఫిర్యాదు. ప్రమోటర్లు, డైరెక్టర్లు, బ్యాంకు అధికారులపైనా కేసు నమోదు. మొత్తం 18 బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి రూ.5,571.35 కోట్ల రుణాలు.. అన్ని బ్యాంకులు, ఆర్థిక సంస్థలను మోసగించినట్లు ఆరోపణలు. సెర్చ్ వారెంట్ తీసుకుని దాడులు చేపట్టిన సి.బి.ఐ అధికారులు.

## తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి . రేవంత్ రెడ్డి రాష్ట ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.




**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 9**

తెలంగాణ తల్లి అంటే ఒక భావన మాత్రమే కాదు. 4కోట్ల బిడ్డల భావోద్వేగం. ఆ భావోద్వేగానికి నిండైన రూపం మన తెలంగాణ తల్లి" అని ముఖ్యమంత్రి ఆ తల్లికి వినమ్ర నమస్సుమాంజలులు అర్పించారు. "స్వరాష్ట్ర సుదీర్ఘ పోరాట ప్రస్థానంలో సకల జనులను, సబ్బండ వర్గాలను ఐక్యం చేసి నడిపించిన శక్తి స్వరూపిణి తెలంగాణ తల్లి. నాలుగు కోట్ల ప్రజల ఆలోచనను, ఆచరణను కార్యాచరణలన్నింటినీ ఒక చోటకు చేర్చి తెలంగాణ జాతి భావనకు జీవం పోసిన మాతృమూర్తి తెలంగాణ తల్లి. మనల్ని నిరంతరం చైతన్య పరుస్తూ లక్ష్యసాధన వైపు నడిపిస్తున్న గొప్ప స్ఫూర్తి మన తెలంగాణ తల్లి.." అని పేర్కొన్నారు.

## 5శాతం విమానాలు కుదించాలి

న్యూఢిల్లీ : ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వుండేందుకు పూర్తి స్థాయిలో షెడ్యూళ్ళను స్థిరీకరించే ప్రయత్నంలో భాగంగా దాదాపుగా 400 నుండి 500వరకు విమానాల్లో కోత విధించాలని ఇండిగో ఎయిర్‌లైన్స్ నిర్ణయించింది. రోజువారీ 2300 విమానాలు నడిపే ఈ సంస్థ ఇకపై 1800 నుండి 1900 వరకు మాత్రమే విమానాలు నడపనుంది. పూర్తి స్థాయిలో అన్ని విమానాలు నడపడంలో విఫలమైనందున 5శాతం లేదా దాదాపు 115 విమానాల్లో కోత విధించాలని పౌర విమానయాన శాఖ డైరెక్టర్ జనరల్ (డిజిసిఎ) ఇండిగోకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు వెలువడిన గంటల వ్యవధిలోనే ఇండిగో పై నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కంపెనీ సిఇఓ పీటర్ అల్బర్స్ ఒక వీడియో ప్రకటన జారీ చేశారు. ఎయిర్‌లైన్స్ కార్యకలాపాలు పూర్తి స్థాయిలో స్థిరీకరించబడ్డాయని, సంస్థ వెబ్‌సైట్‌లో కనిపించే విమానాలు సర్దుబాటు చేసిన నెట్‌వర్క్‌తో షెడ్యూల్ ప్రకారం నడుస్తాయని తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సినీ ప్రముఖుల సమావేశం

**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 9**



హాజరైన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, అల్లు అరవింద్, సురేష్ బాబు, దిల్ రాజు, నటులు జెనీలియా, అక్కినేని అమల, పలువురు టాలీవుడ్, బాలీవుడ్ ప్రముఖులు. రాష్ట్రంలో సినీ ఇండస్ట్రీ అభివృద్ధికి కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేసిన సీఎం ఫ్యూచర్ సిటీలో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని వివరించిన ముఖ్యమంత్రి 24 క్రాఫ్ట్స్ లో సినిమా ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా స్థానికులను ట్రైన్ చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించిన సీఎం ఫ్యూచర్ సిటీలో స్టూడియోలను ఏర్పాటు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని తెలిపిన సీఎం స్క్రిప్ట్ తో వస్తే సినిమా పూర్తి చేసుకుని వెళ్ళేలా రాష్ట్ర ప్రభుత్వం సినీ ఇండస్ట్రీని ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేసిన సీఎం.

# సంక్రాంతి నుంచి అన్ని ప్రభుత్వ సేవలు ఆన్‌లైన్‌లోనే ఏపీ సీఎం చంద్రబాబు

### ఆర్టీజీఎస్ సమీక్షలో అధికారులకు సీఎం కీలక సూచనలు
### ఆర్టీసీ సేవలు మెరుగుపరచాలని, డ్రోన్ల వినియోగం పెంచాలని నిర్దేశం
### రిజిస్ట్రేషన్ పత్రాలు నేరుగా లబ్ధిదారుల ఇంటికే పంపేలా చర్యలు
### 'మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్'పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచన

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 9**



వచ్చే సంక్రాంతి నాటికి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ సేవలను ప్రజలకు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆర్టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ)పై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ మేరకు కీలక సూచనలు చేశారు. పారదర్శక పాలన అందించడంతో పాటు, ప్రభుత్వ పనితీరుపై ప్రజల సంతృప్తి స్థాయిని పెంచడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగే అవసరం లేకుండా అన్ని సేవలను అందించాలని సీఎం నిర్దేశించారు. ఇందుకు 'మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్'ను సమర్థంగా వినియోగించుకోవాలని, దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికీ కొన్ని శాఖలు భౌతికంగానే సేవలు అందిస్తున్నాయని, అవి వెంటనే తమ పద్ధతి మార్చుకుని ఆన్‌లైన్ బాట పట్టాలని చంద్రబాబు అన్నారు. సందర్భంగా పలు శాఖలకు ముఖ్యమంత్రి నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రిజిస్ట్రేషన్ల అనంతరం డాక్యుమెంట్లను కొరియర్ ద్వారా నేరుగా లబ్ధిదారుల ఇళ్లకే పంపాలని సూచించారు. ఆర్టీసీ బస్టాండ్లలో, ముఖ్యంగా టాయిలెట్ల వద్ద పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. భవిష్యత్తులో డ్రోన్ల వినియోగం గణనీయంగా పెరుగుతుందని, వాటి సేవలను మరింత విస్తృతం చేసేందుకు ఒక మాస్టర్ ప్లాన్ రూపొందించాలని చెప్పారు. పురుగు మందుల వాడకాన్ని తగ్గించేందుకు డ్రోన్లను ఎలా ఉపయోగించవచ్చో రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

## తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట వ్యాప్తంగా వివిధ జిల్లాల కలెక్టరేట్ల ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాలను విర్చువల్‌గా ఆవిష్కరించారు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 9**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ -2025 జరుగుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా ఏర్పాటు చేసిన కార్యక్రమం నుంచి తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , ఇతర మంత్రివర్గ సహచరుల సమక్షంలో గ్లోబల్ సమ్మిట్ వేదికగా జరుపుకోవడం శుభ పరిణామమని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజలు గ్లోబల్ సమ్మిట్‌కు హాజరైన వివిధ దేశాల ప్రతినిధులు, దేశ పారిశ్రామిక వేత్తలకు ఈ సందర్భంగా తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ ఆవిష్కరణ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. "ప్రజల ఆలోచనలను, దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, మైనారిటీల ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రతినిత్యం తెలంగాణ తల్లిని స్ఫూర్తిగా తీసుకుని, ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో ఒక బలమైన సంకల్పంతో నిర్ణయం తీసుకుని ఈ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టింది. యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ ఆధ్వర్యంలో ఆనాటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వం 9 డిసెంబర్ 2009 న తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నామని ప్రకటన చేసిన మంచి రోజు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను ప్రతిబింబిస్తూ తీసుకున్న ఆ నిర్ణయం ఈ ప్రాంత ప్రజలకు సంతోషాన్ని ఇవ్వడమే కాకుండా ఆత్మగౌరవాన్ని అందించాయి. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డిసెంబర్ 9 కి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి 60 సంవత్సరాల ప్రజల బలమైన


ఆకాంక్షను నెరవేర్చిన పర్వదినాన్ని తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించి, ప్రతి ఏటా డిసెంబర్ 9 తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలను జరుపుకుంటున్నాం గతేడాది రాష్ట్ర పరిపాలన కేంద్రమైన సచివాలయంలో ఆవిష్కరించుకుని ఒక స్ఫూర్తిని తీసుకొచ్చాం.

ఈరోజు అన్ని జిల్లా కలెక్టరేట్లలో ఆవిష్కరించుకున్నాం. స్వరాష్ట్ర కల నిజమై, తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు నిటారుగా నిలబడి సంక్షేమం, అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా రూపుదిద్దుకుంటున్నది.." అని అన్నారు.







# అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం.




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.డిసెంబర్ 9.అంతర్జాతీయ వ్యతిరేక దినమును పురస్కరించుకొని మక్తల్ ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల నందు వివిధ పాఠశాల లోని 8వ తరగతి 9వ తరగతి పదవ తరగతి.విద్యార్థిని/విద్యార్థులకు:అవినీతి నిర్మూలనకై విద్యార్థుల పాత్ర మరియు మధ్యదళారులవలన సమాజానికి లాభామ/నష్టమా? అనే అంశం పైవ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానం చెయ్యడం జరిగినది. ఇట్టి కార్యక్రమము సమాచార హక్కు రక్షణ చట్టం, వారి ఆధ్వర్యంలో జరిగినది. జిల్లా అధ్యక్షులు జి. నారాయణ మాట్లాడుతూ చట్టం యొక్క అవస్కతా గురించి అవినీతిని నిర్మూలించే పద్ధతుల గురించి వివరిచడం జరిగినది. కార్యక్రమం లో పాల్గొన్నవారు. ఎస్. హాజమ్మ ఆర్ టీ ఐ రాష్ట్ర మహిళా కన్వీనర్, బాలరాజ్ ఆర్ టీ ఐ జిల్లా ఉపధ్యక్షులు, పుష్పలత ఉప తహశీల్దర్ పాఠశాల ఎహ్ ఏం సుధీర్ కురమూర్తి టీచర్, కిష్టయ్య గౌడ్ ఆర్ టీ ఐ ఏం ఓ ఐ ఎఫ్ టీం పాల్గొనినారు.

# హైదరాబాదులో 13.న మెస్సి. ఫుట్బాల్ మ్యాచ్.

## మంత్రి వాకిటి శ్రీహరి.



నివాస్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్. 13న మెస్సీ ఫుట్ బాల్ మ్యాచ్ నేపథ్యంలో ఏర్పాట్లపై ఉప్పల్ స్టేడియంలో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ ఎ టి జి చైర్మన్ శివసేనా రెడ్డి, పోలీసు,స్పోర్ట్స్ అధికారులు మంత్రి వాకిటి శ్రీహరి ఇప్పుడు ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూస్తుంది మెస్సీతో సీఎం రేవంత్ రెడ్డి ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడుతారు ఈ మ్యాచ్ కోసం దేశం నలుమూలల నుండి అభిమానులు వచ్చే అవకాశం ఉంది మ్యాచ్ కోసం వచ్చే వారికి ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని,ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురోకుండా చూసుకోవాలని,తగిన పార్కింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.

# ఎన్డీయే మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్.



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 9

ఈ నెల 11వ తేదీ నుంచి 25వ తేదీ వరకు జరిపే "అటల్ సందేశ్ – మోదీ సుపరిపాలన" యాత్రలో పాల్గొనాలని నేతలకు పిలుపు. వాజ్‌పేయ్ శతజయంతి కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొని విజయవంతం చేయాలి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

# జిల్లాలో నాలుగో విడత భూ సర్వే



నివాస్ న్యూస్ ప్రతినిధి

భీమవరం . జిల్లాలో నాలుగో విడత భూ సర్వేకు సంబంధించి రోవర్‌లను సిద్ధం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో జెసి టి.రాహుల్ కుమార్ రెడ్డి రోవర్స్ పనితీరును పరిశీలించి మాట్లాడారు. జిల్లాలో మొత్తం 114 రోవర్లు అందుబాటులో ఉండగా వాటిలో 42 మాత్రమే పనిచేస్తున్నాయని, మిగిలిన వాటిలో కొన్ని రీఛార్జి చేయవలసి ఉండగా కొన్ని రిపేర్లు చేయాల్సి ఉందని జెసికు అధికారులు వివరించారు. రీఛార్జ్ చేయవలసినవి చేయించాలన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష.



అమరావతి నివాస్ న్యూస్ డిసెంబర్ 9

అపరిశుభ్రతే అసలు జబ్బు.. ప్రజల్లో చైతన్యం పెంచాలి.స్క్రబ్ టైఫస్‌పై అధ్యయనానికి వైద్య నిపుణులతో టాస్క్‌ఫోర్స్. ప్రభుత్వ చర్యలతో 48 శాతం తగ్గిన అంటువ్యాధులు.డెంగ్యూ 56 శాతం, మలేరియా 11 శాతం, చికున్ గున్యా 46 శాతం తగ్గుదల. సీజనల్ వ్యాధులను పూర్తిగా కట్టడి చేయాలి : ముఖ్యమంత్రి చంద్రబాబు

# దెబ్బతిన్న గ్రామీణ ప్రాంతాల రోడ్ల నిర్మాణానికి నిధులు విడుదల.



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 9

రూ.2,123 కోట్లు విడుదల చేస్తూ పరిపాలన అనుమతిస్తూ ఆదేశాలు.. 26 జిల్లాల్లో 4,007 కి.మీ మేర గ్రామీణ రోడ్ల నిర్మాణానికి నిధులు.లి ఐ.ఎస్.జగన్నాథపురం లో రూ.7.60 కోట్లతో రోడ్లు మంజూరు.. ఇటీవల పర్యటనలో ప్రజల నుంచి వచ్చిన వినతిపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. రెండు దశాబ్దాలుగా రోడ్లు లేకుండా ఇబ్బందులు పడుతున్న గ్రామస్థులు.

# రివాస్‌తో శాన్ ఫ్రాన్సిస్కోలో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు



అమరావతి నివాస్ న్యూస్ డిసెంబర్ 9

అనంతరం salesforce ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ రాగినేనితో సమావేశమయ్యారు. Ohmium చీఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆఫీసర్ చొక్కలింగం కరుప్పయ్యతో ముఖాముఖి మాట్లాడారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని, అమరావతి క్వాంటం వ్యాలీ, విశాఖ డేటా హబ్, ఏపీ పోర్టుల అభివృద్ధిలో భాగం అవ్వాలని, సంబంధిత రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని లోకేష్ కోరారు.

# ఆ అసైన్డ్ భూముల వివరాలను పునఃపరిశీలించండి చంద్రబాబు ఆదేశం



అమరావతి నివాస్ న్యూస్ నివాస్ న్యూస్ డిసెంబర్ 9

రెవెన్యూ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో నిర్వహించిన సమీక్షకు మంత్రి అనగాని సత్యప్రసాద్, సీసీఎల్ఏ అధికారులు హాజరయ్యారు. ఫ్రీ హోల్డ్‌లో ఉంచిన అసైన్డ్ భూములు, 22ఏ, రీ సర్వే, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు తదితర అంశాలపై సీఎం చర్చించారు. గత ప్రభుత్వ హయాంలో ఫ్రీ హోల్డ్‌లో ఉంచిన 5,74,908 ఎకరాల అసైన్డ్ భూముల వివరాలను పునఃపరిశీలించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# ఘనంగా రెండవ రోజు తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ -2047



నివాస్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్. ఫ్యూచర్ సిటీ. 2036 ఒలంపిక్స్ లో అధిక పథకాల లక్ష్యం గా ముందుకు సాగుతున్న తెలంగాణ తెలంగాణ ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సదస్సులో మంత్రి వాకిటి శ్రీహరితెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ -2047 లో భాగంగా తెలంగాణ ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సదస్సు లో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ... రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడా విధానంలో సంస్కరణలు తీసుకొస్తూ క్రీడా పాలసీని ప్రకటించడం జరిగిందని తెలిపారు. 2036 ఒలంపిక్స్ లో, అంతర్జాతీయ స్థాయి పోటీలో తెలంగాణ క్రీడాకారుల ప్రాతినిధ్యం పెంచే లక్ష్యంగా పాలసీని అమలు చేస్తున్నామని తెలిపారు. క్రీడాకారులు, పారిశ్రామికవేత్తలు ప్రభుత్వ పెద్దలతో కమిటీ సభ్యులుగా తెలంగాణ స్పోర్ట్స్ హబ్ ను ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ క్రీడా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా నిధుల సమీకరణ కోసం స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఫండ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ అథారిటీని నూతనంగా ఏర్పాటు చేశామని మంత్రి తెలియజేశారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ద్వారా పాఠశాల స్థాయి నుండే క్రీడా వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. అదేవిధంగా బాలికలకు, పారా అథ్లెట్ ల కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. స్పోర్ట్స్ స్కూల్లోని క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు లౌబరో యూనివర్సిటీ, కొరియా నేషనల్ స్పోర్ట్ యూనివర్సిటీ వంటి సంస్థలను భాగస్వాములుగా చేసే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణలోనే 119 నియోజకవర్గాల్లో మినీ స్టేడియాలు, గ్రామాల్లో క్రీడా మైదానాల ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వెయ్యి ఎకరాల్లో శాటిలైట్ స్పోర్ట్స్ సిటీని ఏర్పాటు చేసి తద్వారా ఒలంపిక్, అంతర్జాతీయ స్థాయి క్రీడా ఈవెంట్లకు ఆతిథ్య కేంద్రంగా హైదరాబాదును తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. స్పోర్ట్స్-టెక్ స్టార్టప్ లు టూరిజం లాంటివి అన్నీ టీ- హబ్, టి.ఎస్- ఐ పాస్ భాగస్వామ్యంతో ముందుకు సాగుతున్నాయన్నారు. అథ్లెట్ ల సంక్షేమానికి మా ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వారికోసం గ్రేడెడ్ ఇంటెన్సివ్ లు, ఇన్సూరెన్సు, గురువందనం లాంటి స్కీములు ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. క్రీడా వ్యవస్థను బలోపేతం చేయడం కోసం కోచింగ్ మౌలిక సదుపాయాలు ఇన్నోవేషన్ అథ్లెట్ డెవలప్మెంట్ రంగాల్లో తోడ్పాటుకు భాగస్వాములు కావడానికి ఈ వేదిక ద్వారా ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ సదస్సులో మైనారిటీ శాఖ మంత్రి, ఇండియన్ క్రికెట్ టీం మాజీ కెప్టెన్ అజారుద్దీన్, తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.పీ జితేందర్ రెడ్డి,స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేనారెడ్డి,స్పోర్ట్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్ రంజన్, మాజీ క్రికెటర్లు అనిల్ కుంబ్లే,అంబటి రాయుడు, బ్యాడ్మింటన్ క్రీడాకారులు పుల్లెల గోపీచంద్ పీ.వీ సింధు, జ్వాలా గుత్తా, స్పోర్ట్స్ సీనియర్ జర్నలిస్ట్ బాలా మజుందార్, స్పోర్ట్స్ హబ్ మెంబర్ వితాదాని తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి మండలంలోని నాగపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి చింతల బాలరాజ్ ప్రచారం వేగం.





సంగారెడ్డి, డిసెంబర్ 09,నివాస్ న్యూస్...సంగారెడ్డి ప్రయత్నం న్యూస్. నాగపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి చింతల బాలరాజ్ ప్రచారం ఊపందుకుంటోంది. గ్రామ ప్రజలను ఇంటింటికి వెళ్లి కలిసి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, పరిష్కార మార్గాలపై చర్చిస్తున్నారు. ప్రజలే శక్తి గ్రామమే అభివృద్ధి కేంద్రం" అన్న నమ్మకంతో ప్రజల్లోకి వెళ్లి మద్దతు కోరుతున్న బాలరాజ్, గ్రామం అభివృద్ధి పట్ల తన కట్టుబాటును స్పష్టం చేస్తున్నారు. ప్రజలు సూచించిన ముఖ్య అంశాలు. మురికి కాల్వల నిర్మాణం సీసీ రోడ్ల ఏర్పాటు వీధి దీపాల మెరుగుదల తాగునీటి సమస్య పరిష్కారం క్రీడా ప్రాంగణ అభివృద్ధి ఈ సూచనలను పరిగణలోకి తీసుకుని గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు బాలరాజ్ వెల్లడించారు. ప్రజల ఆశీర్వాదం లభిస్తే గ్రామాన్ని మరింత పురోగతి దిశగా తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు.

# సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో జగ్గారెడ్డి ప్రసంగం.

సంగారెడ్డి,డిసెంబర్ 09, నివాస్ న్యూస్...



మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ చూపించిన మార్గంలో నడుస్తూ, ఇందిరా గాంధీ%–%రాజీవ్ గాంధీ ఆదర్శాలను అనుసరించిన నాయకురాలు సోనియా గాంధీ. యుపిఏ చైర్‌పర్సన్‌గా దేశ ప్రజలకు ఉపాధి హామీ పథకం అందించి లక్షలాది పేద కుటుంబాలను ఆర్థికంగా ముందుకు నడిపించిన గొప్ప నాయకత్వం ఆమెది. సంగారెడ్డిలో సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జగ్గారెడ్డి మాట్లాడుతూ "దేశ ప్రజలు దేవతామూర్తిగా కొలిచే ఇందిరా గాంధీ కోడలిగా, రాజీవ్ గాంధీ భార్యగా సోనియా గాంధీ దేశ రాజకీయాలపై తనదైన ముద్ర వేశారు. ఇది చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే విషయం" అని అన్నారు. యుపిఏ ప్రభుత్వ హయాంలో, సోనియా గాంధీ – రాహుల్ గాంధీ ఆలోచనా దిశలో, మన్మోహన్ సింగ్ నాయకత్వంలో పేదల కోసం ఎన్నో సంక్షేమ నిర్ణయాలు తీసుకున్నామనే విషయం అందరికీ తెలిసిందే అని జగ్గారెడ్డి గుర్తుచేశారు. అదే దిశలో ప్రస్తుతం తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 గ్యాస్ సిలిండర్ సన్నబియ్యం పంపిణీ తెల్ల రేషన్ కార్డుల మంజూరు వేల సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ఇవి అన్నీ రాహుల్ గాంధీ దిశానిర్దేశంలో, సీఎం రేవంత్ రెడ్డి మరియు మంత్రి వర్గం సమష్టిగా అమలు చేస్తున్నాయని తెలిపారు. "ఆర్టీసీని మూసేయాలని గత ప్రభుత్వం ఆలోచించినప్పుడు, అదే ఆర్టీసీని ఉచిత బస్సు ప్రయాణంతో లాభాల్లోకి తెచ్చిన ఘనత కాంగ్రెస్‌ది" అని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. ప్రతీ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని, 100 గజాల స్థలం ఉన్నవారికి ?5 లక్షల సాయం అందుతున్నట్లు తెలిపారు. "తెలంగాణ ఇస్తే కాంగ్రెస్ పార్టీకి నష్టం అవుతుందని తెలిసినా, తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ – రాహుల్ గాంధీ ప్రత్యేక రాష్ట్రం ప్రకటించారు. వారి మాటలు, వారి సంకల్పం ఇవే తెలంగాణ రాష్ట్ర రూపకల్పనకు కారణం" అని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు, మీడియాకు, కార్యకర్తలకు స్వేచ్ఛ లేకుండా పోయిందని, నిరసనలు వ్యక్తపరిచే హక్కులే లేవని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇందిరా పార్క్ వద్ద ధర్నా చౌక్‌ను పునరుద్ధరించడం (ప్రజాస్వామ్య పునరుజ్జీవనానికి సంకేతం" అని జగ్గారెడ్డి అన్నారు. సోనియా గాంధీ జన్మదిన వేడుకలకు గ్రామాల్లోని పోచమ్మ లోల్లు, గంగిరెడ్డుల కుటుంబాలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై ఆశీర్వదించారని తెలిపారు.

# 2వ ఎఎన్‌ఎంల సమస్యలు పరిష్కరించాలి

అమరావతి :నివాస్ న్యూస్ ప్రతినిధి అనేక ఏళ్లుగా వైద్యారోగ్య శాఖలో 2వ ఎఎన్‌ఎంగా పనిచేస్తున్న ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఐద్వా జాతీయ నాయకులు డి రమాదేవి డిమాండ్ చేశారు. అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్న 2వ ఎఎన్‌ఎంల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమన్నారు. ఈ పోరాటానికి ఐద్వా మద్దతు ఉంటుందని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం విజయవాడ ధర్నా చౌక్‌లో ఎపి గవర్నమెంట్ కాంట్రాక్టు 2వ ఎఎన్‌ఎం యూనియన్ ఆధ్వర్యాన నిర్వహించిన రెండు రోజుల దీక్షలు మంగళవారంతో ముగిశాయి. రెండవ రోజు దీక్షలను సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పని సర్దుబాటు పేరుతో 2వ ఎఎన్‌ఎంలను సుదూర ప్రాంతాలకు బదిలీ చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. అతి తక్కువ జీతంతో పనిచేస్తున్న వీరిని దూర ప్రాంతాల్లో ఉద్యోగ విధులు అప్పగించడం దారుణమన్నారు. గతంలో మాదిరిగానే యూనిఫాం, అలవెన్సులు చెల్లించాలని కోరారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి కె రవీనా జ్యోతి మాట్లాడుతూ.. 2వ ఎఎన్‌ఎంలు చేస్తున్న వివిధ వర్కులకు సంబంధించి ఇన్సెంటివ్‌లను గతంలో చెల్లించిన విధంగా రూ.2 వేలు చెల్లించాలన్నారు. ఎంటిఎస్‌ను అమలు చేయాలని, ఈలోగా జిఓ 60లో ఇచ్చిన విధంగా రూ.27 వేల వేతనం చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం హెచ్‌ఆర్ పాలసీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ వయో పరిమితిని 62 ఏళ్లకు పెంచాలని, 180 రోజుల చైల్డ్ కేర్ లీవులు ఇవ్వాలని కోరారు. 2014లోగా ఉద్యోగంలో చేరి పనిచేసిన 2వ ఎఎన్‌ఎంలను యూరోపియన్ స్కీం ఎఎన్‌ఎంల వలే రెగ్యులర్ చేయాలన్నారు. అనంతరం చేరిన వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలకు యునైటెడ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వెంకటేశ్వర్లు, హెల్త్ సెక్రటరీస్ అసోసియేషన్ కార్యదర్శి సుజాత, యుపిహెచ్‌సి వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నరాజు సంఘీభావం తెలిపారు.

# హైదరాబాద్ లో పెట్టుబడుల జాతర!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 09**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' తొలిరోజే పెట్టుబడుల సునామీ సృష్టించింది. సోమవారం ప్రారంభమైన ఈ సదస్సులో ఏకంగా 35కు పైగా సంస్థలు సుమారు రూ.2.43 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేం దుకు ముందుకొచ్చాయి. ఇప్పటివరకు దావోస్‌కు వెళ్లి పెట్టుబడులను ఆకర్షించే సంప్రదాయానికి భిన్నంగా, ఈసారి దావోస్‌నే హైదరాబాద్‌కు రప్పించడం లో రేవంత్ సర్కార్ విజయం సాధించిందని పారిశ్రామిక వర్గాలు ప్రశంసించాయి. హైదరాబాద్‌లోని ఫ్యూచర్ సిటీలో ప్రారంభమైన ఈ సదస్సులో పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు భారీ పెట్టుబడులు ప్రకటించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు చెందిన 'ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్' రూ.41 వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఒప్పందం చేసుకుంది. రాబోయే పదేళ్లలో తమ పెట్టుబడు లను లక్ష కోట్లకు పెంచుతా మని సంస్థ డైరెక్టర్ ఎరిక్ స్విడర్ తెలిపారు. బ్రూక్ ఫీల్డ్ యాక్సిస్ వెంచర్స్ కూటమి గ్లోబల్ రీసెర్చ్, డీప్ టెక్ హబ్ ఏర్పాటుకు రూ .75 వేల కోట్లు, విన్ గ్రూప్ పునరుత్పాదక ఇంధన రంగంలో రూ.27,000 కోట్లు పెట్టుబడి పెట్టనున్నాయి. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ సదస్సును ప్రారంభించగా, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకు మార్, నోబెల్ గ్రహీత కైలాశ్ సత్యార్థి వంటి ప్రముఖులు హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి దార్శనికతను, రాష్ట్ర ప్రభుత్వ కార్యాచరణను పలువురు అంతర్జాతీయ ప్రతినిధులు ప్రశంసించారు. ఇంధన రంగంలోనే లక్ష కోట్లకు పైగా పెట్టుబడులు రాగా, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో జీఎంఆర్ గ్రూప్ రూ.15,000 కోట్లు, అపోలో మైక్రో సిస్టమ్స్ రూ.1,500 కోట్లు పెట్టుబడులు పెట్టనున్నాయి. అపోలో గ్రూప్ విద్య, వైద్య రంగాల్లో పెట్టుబడులకు




ఒప్పందం చేసుకోగా, రిలయన్స్‌కు చెందిన వంతారా కొత్త జూ పార్క్ ఏర్పాటుకు అంగీ కరించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐటీ, గ్రీన్ ఎనర్జీ, విద్య, వైద్యం, పర్యాటకం వంటి అనేక రంగాల్లో పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. సదస్సుకు అనూహ్య స్పందన లభించడంతో ప్రాం గణం కిక్కిరిసిపోయింది.

# ప్రచారంలో దూసుకుపోతున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అమరేశ్వరి శివమణి..





సంగారెడ్డి, డిసెంబర్ 09 నివాస్ న్యూస్......జీర్లపల్లి గ్రామ రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా గ్రామం నిండా ఊపిరిబిగపట్టే ప్రచారం నడుస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజల్లో విశేష ఆదరణ సొంతం చేసుకుంటూ, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అమరేశ్వరి శివమణి ప్రచారంలో దూసుకుపోతున్నారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ, ప్రతి సమస్యను నేరుగా వినిపిస్తూ, ప్రజల పలుకరింపులు, ఆశీస్సులు అందుకుంటున్నారు. "ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తాం" అన్న నినాదంతో ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నారు. జీర్లపల్లి అభివృద్ధే లక్ష్యం అమరేశ్వరి శివమణి ప్రచారంలో స్పష్టం చేసిన ప్రధాన విషయం "గ్రామ అభివృద్ధే మా ఏకైక లక్ష్యం." పక్కా రహదారులు శుద్ధి చేసిన త్రాగునీరు విద్యుత్ సమస్యల పరిష్కారం మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతం యువతకు ఉపాధి అవకాశాలు వృద్ధుల సంక్షేమం అలాంటి అంశాలన్నీ తమ ప్రాధాన్య క్రమంలో ఉన్నాయని ఆమె వెల్లడించారు. ప్రజల నమ్మకం – ఆమె బలం గ్రామస్తులు పలువురు మాట్లాడుతూ "ఈసారి అభివృద్ధి చేయగలిగే నాయకురాలు అమరేశ్వరి శివమణి మాత్రమే" అంటూ బహిరంగంగా తమ మద్దతు ప్రకటిస్తున్నారు. ఇంటింటా పూల వర్షం, సత్కారాలు, ఆశీస్సులు ఆమె విజయానికి సంకేతం లా కనిపిస్తున్నాయి. సర్పంచ్ అభ్యర్థిగా గట్టి పోటీలో ముందంజ ఉన్న దని అభిప్రాయం. సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ అధికార బలం కూడా ఆమెకు కలవడంతో ప్రచారం రోజురోజుకూ వేగం పెంచుకుంటోంది. అమరేశ్వరి శివమణి ప్రచార బృందయు వనితలు, యువత, వృద్ధులుఒకే ధ్వనిలో "అభివృద్ధి కోసం అమరేశ్వరి శివమణి" అంటూ నినాదాలు చేస్తున్నారు. జీర్లపల్లి ప్రజలు మార్పు కోసం ఎదురు చూస్తున్నారనే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఆ మార్పును అందించే నాయకురాలిగా అమరేశ్వరి శివమణి పేరు గట్టిగా వినిపిస్తోంది. రాబోయే రోజుల్లో ప్రచారం మరింత వేగం అందుకోవడంతో ఈ ఎన్నికల్లో ఆమె ఓటర్లను ఏ మేరకు ఆకట్టుకుంటారో చూడాలి.

# డాన్సర్ అసోసియేషన్ ఎన్నికల్లో సుమలత ఘనవిజయం!

## తెలుగు సినిమా, టీవీ డాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికల్లో ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ భార్య సుమలత అలియాస్ అయేషా ఘన విజయం సాధించారు.

**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్9**

మొత్తం 510 ఓట్లకు గాను 439 ఓట్లు పోలవ్వగా సుమలతకు 228 ఓట్లు వచ్చాయి. ఆమె ప్రత్యర్థి జోసెఫ్ ప్రకాశ్ మాస్టర్‌కు 199 ఓట్లు మాత్రమే దక్కాయి. మరో అభ్యర్థి చంద్రశేఖర్‌కు 11 ఓట్లు లభించాయి. ఈ ఫలితాలతో 29 ఓట్ల భారీ మెజారిటీతో సుమలత అధ్యక్ష పదవిని దక్కించుకొని అందరి దృష్టిని ఆకర్షించారు. ముఖ్యంగా ఎలాంటి గ్రూప్ సపోర్టు, పెద్దల బలమైన బహిరంగ మద్దతు లేకుండా ఒంటరిగా బరిలోకి దిగి విజయం సాధించడం డాన్సర్స్ అసోసియేషన్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఎన్నికల్లో సుమలత విజయం అంత సులువుగా జరగలేదనే చెప్పాలి. ఆమె ప్రత్యర్థి జోసెఫ్ ప్రకాశ్ మాస్టర్‌కు శేఖర్ మాస్టర్, భాను మాస్టర్, రఘు మాస్టర్, పొల్లకి విజయ్, జోజో శామ్, చంద్రకిరణ్ వంటి సీనియర్ డాన్స్ మాస్టర్లు బహిరంగంగా మద్దతు ప్రకటించారు. అలాగే గతంలో జానీ మాస్టర్‌పై కేసు పెట్టి ఆయన జైలుకు వెళ్లడానికి కారణమైన డాన్సర్ సృష్టి వర్మ కూడా ఉదయం నుంచే ఎన్నికల హాల్‌లో ఉండి జోసెఫ్ ప్రకాశ్‌కు మద్దతుగా గట్టిగా ప్రచారం చేశారు. జానీ మాస్టర్ భార్యని ఎలాగైనా ఓడించాలన్న కసితో ఆమె తిండి కూడా తినకుండా గంటల తరబడి అక్కడే ఉండి ఓట్లను ప్రభావితం చేయాలని ప్రయత్నించిన విధానం ఎన్నికలను మరింత రసవత్తరంగా మార్చేసింది. సుమలతను ఓడించాలనే లక్ష్యంతో సృష్టి వర్మ చేసిన ప్రయత్నాలు చివరకు ఫలించలేదు. గ్రౌండ్ లెవల్‌లో సుమలతకు లభించిన మద్దతు ముందు అన్ని లెక్కలు తారుమార య్యాయి. సీనియర్ మాస్టర్ల మద్దతు ఉన్నప్పటికీ జోసెఫ్ ప్రకాశ్ పరాజయం పాలవడం%ౌ% ఎలాంటి క్యాంప్ పాలిటిక్స్ లేకుండా సుమలత గెలవడం అసోసియేషన్‌లో కొత్త చర్చకు తెరలేపింది. డాన్సర్స్‌లో నమ్మకం, వ్యక్తిగత అనుబంధం ఎంత ముఖ్యమో ఈ ఎన్నికల ఫలితం చెప్పకనే చెప్పింది. సింపుల్ క్యాంపెయిన్, స్పష్ట మైన మాట, నిజాయితీనే తన బలం అంటూ సుమలత ముందుకు వెళ్లిన తీరు చాలా మందికి ఆకట్టుకుంది. ఈ విజయం వెనుక సుమలత జీవితంలో ఎదు ర్కొన్న కఠిన పరిస్థితులు కూడా ఒక కారణంగా పలు వురు పేర్కొంటున్నారు. గతంలో జానీ మాస్టర్‌పై వచ్చిన ఆరోపణల సమ యంలో ఆమె ఎదుర్కొన్న మానసిక ఒత్తిడి అంతా ఇంతా



కాదు. ఆ సమ యంలో భర్తపై ఆరోపణలు రావడంతో కుటుంబం తీవ్ర ఆవేదనకు లోనైంది. అయినప్పటికీ సుమలత భర్తకు అండగా నిలిచారు. కోర్టు కేసుల్లో, పోలీసు విచారణల్లో జానీ మాస్టర్‌కు ధైర్యం చెప్పుతూ%ౌ% న్యాయ పోరాటంలో అతనితో పాటు ముందుకు నడిచా రు. చాలా మంది వెనక్కి తగ్గిన సమయంలో ఆమె మాత్రం భర్త నిర్దోషేనన్న నమ్మకంతో దృఢంగా నిలబడటం ఇండస్ట్రీలో పలువురిని ఆకట్టుకుంది.

## "ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు" లో భాగంగా మంగళవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(ఐడిఓసి) ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఆవిష్కరించారు.....






నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసెంబర్ 9 ప్రతినిధి సంతోష్ కుమార్ "ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలు" లో భాగంగా మంగళవారం మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(ఐడిఓసి) ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. తెలంగాణ సాంస్కృతిక కళాకారులు ఆలపించిన ప్రభుత్వ ప్రజా పాలన, సంక్షేమం పై పాడిన పాటలు అందరిని ఎంతగానో అలరించాయి.

## కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీఓ వసంత బాబు, డీఎస్పీ రవిబాబు, మున్సిపల్ కమిషనర్ వంశీ భార్గవ్



**కళ్యాణదుర్గం నివాస్ న్యూస్ డిసెంబర్ 9**

సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు లేదా. కిజచపరిచే పదాలు వాడితే చట్టారమైన చర్యలు. మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి 200మీటర్లు 144సెక్షన్ అమలు.

## ఇందిరమ్మ చీరలో మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 9**

ఇందిరమ్మ చీరలో తెలంగాణ రెజ్లింగ్ గ్లోబల్ సమీట్( 2025) కు బయలుదేరిన తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

## ఆంధ్రప్రదేశ్ లో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 22 నుంచి శిక్షణ మొదలుకానుంది.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 9**

అంతకంటే ముందు ఈ నెల 16న మంగళగిరి బెటాలియన్ లోని పరేడ్ గ్రౌండ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ శిక్షణ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన అభ్యర్థులు వారి తల్లిదండ్రులతో సహా ఈ ప్రారంభకార్యక్రమానికి హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు. వారిని ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. అనంతరం.. అభ్యర్థులంతా వారి సొంత ఊళ్లకు వెళ్లి, తిరిగి 22వ తేదీ లోపు వారికి కేటాయించిన పీటీసీ, డీటీసీ, బీటీసీల్లో రిపోర్టు చేయాల్సి ఉంటుంది. అక్కడ 9 నెలల పాటు వారికి శిక్షణ ఉంటుంది. తొలి విడత నాలుగున్నర నెలల పాటు శిక్షణ పూర్తయ్యాక వారం రోజుల పాటు సెలవులిస్తారు. తర్వాత రెండో విడత శిక్షణ ఉంటుంది.

మొత్తం 6,100 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ కాగా, 6,015 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. యాంటిసిడెంట్స్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయ్యాక వారిలో 5,551 మంది 'ఫిట్ ఫర్ ట్రైనింగ్ (శిక్షణకు అర్హత)' సర్టిఫికేట్ పొందారు. వీరందరికీ ఇప్పుడు శిక్షణ ఇవ్వనున్నారు.

# రియల్ టైమ్‌లో ఆటో మ్యుటేషన్

అమరావతి బ్యూరో : రాష్ట్రంలో పట్టాదారుపాస్ పుస్తకాలతో సహా అన్నింటిని రియల్‌టైమ్‌లో ఆటోమ్యుటేషన్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో మంగళవారం రెవెన్యూశాఖపై ఆయన సమీక్షించారు. రిజిస్ట్రేషన్ అయిన వెంటనే ఆటోమ్యుటేషన్ జరిగేలా వ్యవస్థను తీర్చిదిద్దాలన్నారు. పట్టాదారు పాస్ పుస్తకం కోసం భూ యజమానులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదన్నారు. 2027 డిసెంబరు నాటికి భూముల రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. జాయింట్ లాండ్ పార్సెల్స్ మ్యాప్స్ వివాదాలను త్వరితగతిన పరిష్కరించాలని, భూమి వివరాలు డేటా బేస్ ఆన్‌లైన్‌లో ఉంటే ఇసి జారీ చేయడం సులభమ వుతుందన్నారు. వైసిపి హయాంలో ఫ్రీ హోల్డ్‌లో తొలగించిన అసైన్డ్ భూముల వివరాలను పున: పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. డాక్యుమెంట్ల వివరాలను ట్యాంపర్ చేయకుండా బ్లాక్‌చెయిన్ లాంటి పటిష్ట వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. భూముల వివరాలు అన్నీ పారదర్శకంగా ఆన్‌లైన్‌లో ఉంచితే వివాదాలు తలెత్తవన్నారు. వివాదాస్పద(డిస్ప్యూట్) భూముల వివాదాలను పరిష్కరించే అధికారం ఇప్పటి వరకు జాయింట్ కలెకర్లకు ఉండగా ఆ అధికారాన్ని ఆర్‌డిఓలకు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. చుక్కల భూములను 22(ఎ) నుంచి తొలగించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.

# పత్తి కొనుగోలులో పట్టువిడుపులుండాలి

చిలకలూరిపేట, నాదెండ్ల : పత్తిని కష్టపడి కొనుగోలు కేంద్రాలకు తెస్తే దాన్ని నిబంధనల పేరుతో వెనక్కు పంపడం న్యాయం కాదని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. నాణ్యత తక్కువగా ఉన్న పంటకూ ధర నిర్ణయించి కొనాలని కోరారు. నాదెండ్ల మండలం గణపవరంలోని వెంకటకృష్ణ ఎంటర్ ప్రైజెస్‌లో ఏర్పాటు చేసిన సిసిఐ కొనుగోల కేంద్రాన్ని ఎమ్మెల్యే మంగళవారం పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో మాట్లాడారు. పట్టువిడుపులు ప్రదర్శించి రైతులకు న్యాయం చేయాలన్నారు. పత్తిని బోరాల్లో కాకుండా లూజ్‌గా తేవాలనే నిబంధనను తొలగించాలని ఆదేశించారు. తుపాను, వర్షాల వల్ల నాణ్యత తగ్గిందని, బాగోలేని పత్తిని తీసేసి మంచిపత్తికే తగిన ధర ఇవ్వాలని రైతులు కోరుతున్నారని చెప్పారు. అయితే నిబంధనలు అంగీకరించవంటూ బయ్యర్లు చెబుతున్నారని, దీనిపై తాను జిల్లా కలెక్టర్‌తో మట్లాడగా కొనుగోల చేసేలా వారికి సూచించారని చెప్పారు. ఇక్కడి సమస్యలపై సిఎం, వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు.

# బాయ్స్ హై స్కూల్ కాంపౌండ్ వాల్ పడిపోయి పరిశుభ్రత లేక విద్యార్థులకు తీవ్ర సమస్యలు.



నివాస్ న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో ఉన్న బాయ్స్ హై స్కూల్ కాంపౌండ్ వాల్ పడిపోయి పరిశుభ్రత సరిగా లేకపోవడం వల్ల విద్యార్థుల కోసం తీవ్ర సమస్యలు ఏర్పడుతున్నాయి.అంతే కాకుండా ఆ ప్రదేశంలో పిల్లలకు మధ్యాహ్నం భోజనం ఇక్కడే వంటలు చేయడం, బోగండ్లు కడగడం, పందులు, కుక్కలు అనేకమైన మురికి తోడుతుండటం వల్ల, విద్యార్థుల ఆరోగ్యం–సురక్షత తీవ్ర ముప్పుగా మారింది.ఈ విషయం పై ప్రిన్సిపాల్ మరియు ఏం ఈ ఓ అధికారులు ఇప్పటివరకు కాంపౌండ్ వాల్ మరమ్మతు లేదా కొత్త నిర్మాణం చేయడంలో విఫలం కావడం పై స్థానిక ప్రజలు ప్రశ్నిస్తుంటున్నారు.ప్రస్తుతం ఉన్న ఏం ఈ ఓ ఈ సమస్యను గమనించి, పిల్లల సురక్షకు కాంపౌండ్ వాల్ నిర్మించే పనిని త్వరగా చేపట్టి విద్యార్థుల ప్రాణాలను రక్షించాలని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ప్రజలు కోరుతున్నారు..

# గిరిజన ఇంజనీరింగ్ శాఖలో ప్రతి ఉద్యోగి కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాలి: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.మధుకర్








**నివాస్ న్యూస్ భద్రాచలం**

గిరిజన ఇంజనీరింగ్ శాఖ లో ప్రతి ఒక్క ఉద్యోగి కంప్యూటర్ విద్య పై పట్టు పెంచుకొని సాఫ్ట్ స్కిల్స్ నైపుణ్యం పెంచుకొవాలని సూచన చేసిన గిరిజన శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.మధుకర్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మారుతున్న కాలనుగుణముగా గిరిజన శాఖ ఇంజనీరింగ్ ఉద్యోగులు సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలని,కంప్యూటర్ స్కిల్స్ పై పూర్తి అవగాహన పెంచుకొని పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా ప్రగతి నివేదికలు తయారు చేయాలనీ, వారములో కనీసము 3 రోజులు ఫీల్డ్ విజిట్ చేసి అధికారిక గ్రూప్ లో ఫోటోలు పెట్టాలని ఆదేశాలిచ్చారు. ప్రారంభము కానీ అభివృద్ధి పనులు తక్షణమే మొదలుపెట్టి సకలములో పూర్తి చేయాలనీ, కార్యాలయంలో కానీ, క్షేత్ర స్థాయిలో పర్యటనలో పనుల పెండింగ్ లేకుండా చూడాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా నాణ్యత పాటించక పోతే సహించేది లేదని,పనులను పారదర్శకంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచన చేసిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. మధుకర్. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఈ రాజు, ఇంజనీరింగ్ అధికారులు మరియు ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆఫీస్ కీ అతిథి గా వచ్చిన ఖమ్మం డి డి చేత కేక్ కట్ చేయించారు.

# ఆశీర్వదించండి..అభివృద్ధి మరో కోణంలో చూపిస్తా..

**లక్ష్మీదేవి పల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా తాటి అనిత....**
**స్థానికంగా ఉండి ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తా..**



**నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

లక్ష్మీదేవి పల్లి మండల లక్ష్మీదేవి పల్లి పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా తాటి అనిత కాంగ్రెస్ పార్టీ తరఫున పార్టీ ఆదేశాల మేరకు శ్రేయోభిలాషుల ఆధ్వర్యంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత అనేక సంవత్సరాలుగా ప్రజలకు సుపరిచితురాలినని.. పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తూ పార్టీ విధేయతకు కట్టుబడి ఉన్నాననీ.. గ్రామ సర్పంచిగా పోటీ చేస్తున్నానని..ఓటర్లు తనను ఆశీర్వదించి గెలిపిస్తే అన్ని వర్గాలను కలుపుకొని మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దానని..ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చానని తాటి అనిత అన్నారు.సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణము,నిరుద్యోగ యువతి యువకుల కోసం లైబ్రరీ భవనం ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు.

# పంచాయితీ ఎలక్షన్ లో డ్యూటీ చేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు రెండు రోజులు సెలవులు మంజూరు చేయాలి: టిజిటిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్



**నివాస్ న్యూస్ టేకులపల్లి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పంచాయితీ ఎలక్షన్ లు మూడు విడతలలలో జరుగుతుందని, ఈ మూడు విడతలలో ఎలక్షన్ డ్యూటీ పడ్డ ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉందని తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ (టిజి.టిటిఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, అన్నారు. మొదటి విడత ఎలక్షన్ 10,11 తేదీలలో ఎలక్షన్ డ్యూటీ చేసి వెంటనే 12 తారీకున పాఠశాల విధులకు హాజరై తిరిగి రెండో విడత ఎలక్షన్ డ్యూటీ 13,14 తేదీలలో చేసి మరునాడు 15 తారీఖున పాఠశాల విధులకు హాజరై వెంటనే మూడో విడత ఎలక్షన్ డ్యూటీ 16,17 తేదీలలో పాల్గొనడం అంటే విరామం లేకుండా నిర్విరామంగా డ్యూటీ చేస్తున్నారని అన్నారు. కంటిన్యూ గా త్రీ ఫేజ్ ఎలక్షన్ అది కూడా రోజు విడిచి రోజు ఉండడం వలన ఎలక్షన్ డ్యూటీ చేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి లోనయ్యి అలసిపోయే అవకాశం ఉందని అన్నారు. ఎలక్షన్ డ్యూటీ చేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులు 12,15 తేదీలలో మళ్లీ పాఠశాల విధులకు హాజరవ్వడమంటే ఆరోగ్య సమస్యలు కొని తెచ్చుకోవడమేనని అన్నారు. ఎలక్షన్ డ్యూటీ అంటేనే ఒత్తిడితో కూడుకుందని అందులో మూడు ఫేజ్ లలో డ్యూటీ పడ్డ వారి పరిస్థితి వర్ణనాతీతం అని అన్నారు. మూడు ఫేజ్ లలో ఎలక్షన్ డ్యూటీ పడ్డ ఉద్యోగ ఉపాధ్యాయులకు రెండు రోజులు అనగా 12,15 తారీకులలో సెలవు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ (టిజిటిటిఎఫ్)రాష్ట్ర శాఖ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామని ఈ డిమాండ్ న్యాయమైన డిమాండ్ అని పేర్కొన్నారు.

# విద్యుత్ ఘాతంతో చేయి కాళ్లు పోగొట్టుకున్న బాలు కు గౌతమ్ రెడ్డి ఆర్థిక సహాయం





**వరంగల్ జిల్లా డిసెంబర్ 9 న్యూస్**

గతంలో విద్యుత్ ఘాతంతో రెండు కాళ్లు ఒక చెయ్యి పోగొట్టుకున్న అసావత్ బాలు అన్మాండ్, ఏనుగల్లు గ్రామము పరగిరి మండలం కి వరంగల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం యందు గౌతమ్ రెడ్డి ఎస్ ఈ వ్యక్తిగతంగా 16,000/- రూపాయలు మరియు మొత్తంగా 50,000/- రూపాయలు గౌతమ్ రెడ్డి, ఎస్ ఈ మరియు దానయ్య, డి ఈ చేతుల మీదుగా ఎన్పీడీసీఎల్ ఎస్ టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది... ఈ కార్యక్రమంలో గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం కంపెనీ అధ్యక్షులు హర్జి నాయక్ మరియు కంపెనీ సెక్రటరీ అజ్మీర శ్రీరామ్ నాయక్ , వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బానోతు రాజశేఖర్, కె.బి రాజేందర్ మరియు అసోసియేషన్ నాయకులు భాను దయాకర్ మూడు సురేష్ మరి అసోసియేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది..... అదేవిధంగా గతంలో కూడా అసోసియేషన్ తరపున లక్ష రూపాయలు మరియు 1.5 క్వింటాల బియ్యం ఇవ్వడం జరిగింది..

# జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఏ డి శంభు ప్రసాద్ కు శుభాకాంక్షలు తెలిపిన టి ఎస్ యు టి ఎఫ్ భద్రాద్రి జిల్లా కమిటి



**నివాస్ న్యూస్ పాల్వంచ**

జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఏ డి గా బాధ్యతలు చేపట్టి, విధులలో చేరిన శంభు ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన టి ఎస్ యు టి ఎఫ్ భద్రాద్రి జిల్లా కమిటి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి యం.వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి పాషా పాల్వంచ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరావు, హరి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ గ్రూప్ వన్ ఆడిట్ ఆఫీసర్ తల్లిదండ్రులను సన్మానించిన భూపాలపల్లి జిల్లా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు కవిత కిషన్ నాయక్





**హనుమకొండ జిల్లా డిసెంబర్ 9 న్యూస్**

హనుమకొండ జిల్లా లో గ్రూప్ వన్ సర్వీస్ హనుమకొండ కు చెందిన బానోతు లక్ష్మి వెంకట్ దంపతుల కుమారుడు నాగరాజు గ్రూప్ వన్ కేటాగిరిలో అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ ఇన్ స్టేట్ ఆడిట్ ఆఫీసర్ హైదరాబాదు లో ఉద్యోగంలో చేరినందున వారి తల్లిదండ్రులను సన్మానించడం జరిగింది సన్మానించిన జయశంకర్ జిల్లా భూపాలపల్లి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు యం. కవిత కిషన్ నాయక్, శ్రీకాంత్, ప్రవీణ్, లక్ష్మి, సన్మానించడం జరిగింది మరియు వెంకట్ దంపతుల పెద్ద కుమార్తె డాక్టర్ ఎం డి శ్వేత, అల్లుడు డాక్టర్ మోహన్ ఎండి నెఫ్రాలజిస్ట్ కరీంనగర్ మరియు రెండోవ కుమార్తె సరిత శ్రీకాంత్, సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నారు ఈ సందర్భంగా తల్లిదండ్రులు రాత్రి పగలు కష్టపడి చెమట ఒడిచి పిల్లలను ఉన్నత చదువు చదివించి గ్రూప్ వన్, డాక్టర్, ఉన్నత స్థాయిలో ఉంచినందుకు వారి తల్లిదండ్రులను శాలువా పూలదండతో సన్మానం చేయడం జరిగింది మరియు వారి కుమారుడు నాగరాజు ఆడిట్ ఆఫీసర్ కి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలపడం జరిగింది...

# తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసిన ముఖ్యమంత్రి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 9**




తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. "తెలంగాణ తల్లి అంటే ఒక భావన మాత్రమే కాదు. 4కోట్ల బిడ్డల భావోద్వేగం. ఆ భావోద్వేగానికి నిండైన రూపం మన తెలంగాణ తల్లి" అని ముఖ్యమంత్రి ఆ తల్లికి వినమ్ర నమస్సుమాంజలులు అర్పించారు. "స్వరాష్ట్ర సుదీర్ఘ పోరాట ప్రస్థానంలో సకల జనులను, సబ్బండ వర్గాలను ఐక్యం చేసి నడిపించిన శక్తి స్వరూపిణి తెలంగాణ తల్లి. నాలుగు కోట్ల ప్రజల ఆలోచనను, ఆచరణను కార్యాచరణలన్నింటినీ ఒక చోటకు చేర్చి తెలంగాణ జాతి భావనకు జీవం పోసిన మాతృమూర్తి తెలంగాణ తల్లి. మనల్ని నిరంతరం చైతన్య పరుస్తూ లక్ష్యసాధన వైపు నడిపిస్తున్న గొప్ప స్ఫూర్తి మన తెలంగాణ తల్లి.." అని పేర్కొన్నారు.

# ఓటమి భయంతో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఆత్మహత్య

## గుండెపోటుతో ఇద్దరు వార్డు మెంబర్ అభ్యర్థులు మృతి

**సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 9**








రాయికోడ్ మండలం పిప్పడ్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీహెచ్ రాజు(36) అనే వ్యక్తి స్వామి మాలలో ఉన్న రాజు అయ్యప్ప సన్నిధానంలో ఉంటూ.. తనను ఒంటరి వాడిని చేశారని, తనకు మద్దతుగా ఎవరూ ప్రచారం చేయడం లేదని, తాను ఓడిపోతానని చెప్పుకుని బాధపడ్డాడని తెలిపిన తోటి స్వాములు స్వాములు అంతా ధైర్యం చెప్పినా, మనస్తాపం చెంది, రాత్రి అందరు పడుకున్నాక పక్కనే ఉన్న చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న రాజుమరోవైపు సంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మంచర్లగూడ గ్రామంలో పల్లె లత(42), చౌటకూర్ మండలం చక్రియాల గ్రామంలో కొత్తొల్ల పద్మారావు(50) అనే ఇద్దరు వార్డు మెంబర్ అభ్యర్థులు గుండెపోటుతో మృతి

# పోలీస్ స్టేషన్‌లో డోరును కట్ చేసి పారిపోయిన గంజాయి స్మగ్లర్లు



**హనుమకొండ జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 9**

హన్మకొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో గంజాయి సరఫరా చేస్తున్న నలుగురిని నిర్బంధించిన పోలీసులు తెల్లవారుజామున కంప్యూటర్ వద్ద ఉన్న డోరు కట్ చేసి, స్టేషన్‌లో ఉన్న తాళం లేని పాత బైక్‌పై తప్పించుకుని పారిపోయిన ముగ్గురు నిందితులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి, నిందితుల కోసం గాలిస్తున్న పోలీసులు.

# మోడీజీ..? జర ఆదివాసి బిడ్డల అభివృద్ధిని మొదలుపెట్టండి...?


**మావోయిస్టుల ఏరివేత వెనుక అసలు ఉద్దేశం ఏమిటి..?**
**ఆదివాసుల అభివృద్ధా లేదా**
**కార్పొరేట్ ప్రవేశ యజ్ఞమా..?**
**చుంచు కుమార్ రాష్ట్ర అధ్యక్షులు ప్రజా ధర్మ పార్టీ**
**కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించినది ɔ**
**"మార్చి 2026 నాటికి మావోయిస్టులను పూర్తిగా అంతం చేస్తాం.**
**ఈ మాట దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది. కానీ ప్రశ్నించే ధర్మం మర్చిపోకుండా**
**ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ ఒకే ప్రశ్నను ముందుకు తెస్తున్నారు**
**ఇది నిజంగా గిరిజనుల సంక్షేమం కోసమా?**
**లేక గిరిజన భూములను సమస్యలేకుండా కార్పొరేట్ సంస్థలకు అందించే ముందస్తు యజ్ఞమా?**
**1. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం ɔ ప్రజా ధర్మమే**
**ఏ ప్రభుత్వ చర్యైనా ప్రజల ప్రయోజనం కోసం జరగాలి. కానీ ఇక్కడ సందేహం ఇదే**
**ఈ 'ఏరివేత'**
**ప్రజల భద్రత కోసం?**
**లేదాజి**
**భూసంపద కోసం?**
**చుంచు కుమార్ ఎత్తి చూపుతున్నారు:**
**"అధికారమే ధర్మం కాదు. న్యాయం నిలబెట్టడమే ధర్మం."**
**అధికారాన్ని అహంకారంగా ఉపయోగిస్తే అది ప్రజాస్వామ్యానికి గండం.**
**వేమన చెప్పినట్లే ɔ అహంకారంతో నడిచిన అధికారం చరిత్రలో నిలబడదు.**
**2. సమస్యకు శాశ్వత పరిష్కారం ɔ తుపాకీలతో కాదు, అభివృద్ధితోనే**
**చుంచు కుమార్ స్పష్టం చేశారు:**



**హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ డిసెంబర్ 9**

"మావోయిజం తుపాకీతో ఆగదు. ఆశతో, అవకాశంతో, అభివృద్ధితోనే ఆగుతుంది."
గిరిజన ప్రాంతాల్లో ఇవి తప్పనిసరి:
పక్కా ఇళ్లు
5 ఎకరాల పారదర్శక పట్టాలు
రోడ్లు, విద్యుత్, తాగునీరు
హాస్టళ్లు, పాఠశాలలు
యువతకు నైపుణ్య విద్య ం ఉపాధి అవకాశాలు
"బంగారు బతుకులు తుపాకీ బుట్టలో పుడవు%ా
చెమట చుక్కలతోనే పుడతాయి."
3. తక్షణ చర్యలపై డిమాండ్
చట్టం పేరుతో ప్రాంతాలను ఖాళీ చేయించడం సులువు.
కానీ రాజ్యాంగం చెబుతుంది
వారి భూములు, వారి జీవనం, వారి హక్కులు కాపాడటం ప్రభుత్వ బాధ్యత.
అందుకే చుంచు కుమార్ డిమాండ్:
ముందుగా గిరిజన ప్రాంతాలకు అభివృద్ధి ప్రణాళిక
ఆ తర్వాతే భద్రతా చర్యలు
ప్రజలపై పెత్తనం కాదు ɔ ప్రజలతో సంప్రదింపు
పారదర్శక పాలన, న్యాయమైన నిర్ణయాలు
లేకపోతే అది రాజ్యాంగ విరుద్ధ చర్య అవుతుందని హెచ్చరిక.
4. ములుగు ఉదాహరణ ɔ తుపాకీ కాదు, సేవే మార్పును తెచ్చింది
1993 –94లో గుట్టకోయలు, జెల్లకోయల దాడుల్లో 78 మంది ప్రాణాలు కోల్పోయిన తర్వాత,
ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీమతి లక్ష్మీ పార్థసారథి తీసుకున్న నిర్ణయాలు
గిరిజన ప్రాంతానికి జీవం పోశాయి:
పక్కా ఇళ్లు
5 ఎకరాల భూమి పట్టాలు
పాఠశాలలు, హాస్టళ్లు
రోడ్లు, నీటి సదుపాయం
ఆ ప్రాంతాన్ని ప్రజలు గౌరవంగా "లక్ష్మీనగరం" అని పిలిచే స్థాయికి వచ్చారు.
ఇది నిరూపించింది
సేవా దృష్టితో పనిచేస్తేనే శాంతి పుడుతుంది.
5. అధికారానికి పరిమితి ɔ ప్రజలకు స్పష్టత కావాలి
చుంచు కుమార్ ప్రధానమంత్రిని ప్రశ్నిస్తున్నారు:
"ఈ యుద్ధం నిజంగా గిరిజనుల భవిష్యత్తు కోసమేనా?
అయితే వెంటనే అభివృద్ధి పథకాలు అమలు చేయండి."
లేకపోతే:
విద్యార్థులు
మేధావులు
ప్రజాసంఘాలు
నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటాయి.
అభివృద్ధి పేరుతో గిరిజన భూములను కార్పొరేట్ తలుపుల ముందుంచే ప్రయత్నం చేస్తే
లోకతంత్రం నిలువదు.
మావోయిజం యొక్క మూలకారణం ɔ అభివృద్ధి లోపం.
దానికి పరిష్కారం ɔ అవకాశం, న్యాయం, భూముల భద్రత, శాశ్వత అభివృద్ధి.
ప్రజా ధర్మ పార్టీ స్పష్టమైన నిర్ణయం:
"ప్రజల హక్కు రక్షణ, రాజ్యాంగ పరిరక్షణ,
న్యాయపూర్వక అభివృద్ధికే శాంతికి మార్గం."

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 82 ఫిర్యాదుల స్వీకరణ



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 9 ప్రజల సమస్యలకు త్వరిత పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో ఈ రోజు మొత్తం 82 ఫిర్యాదులు స్వీకరించడం జరిగింది. పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి. రాజ శేఖర బాబు, ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు, డి.సి.పి. శ్రీ ఎస్.వి.డి. ప్రసాద్ , ఏ.డి.సి.పి. ఎం. రాజా రావు కార్యక్రమాన్ని నిర్వహించారు.
బాధితులతో ప్రత్యక్షంగా మాట్లాడటం
వృద్ధులు, దివ్యాంగుల వద్దకు స్వయంగా వెళ్లి సమస్యలు తెలుసుకోవడం
సంబంధిత ఎస్.హెచ్.ఓలకు తక్షణ ఆదేశాలు ఇవ్వడం
సమస్యలపై వెంటనే చర్యలు చేపట్టడం జరిగింది.
ఫిర్యాదుల వివరాలు:
భూ/ఆస్తి వివాదాలు – 46
కుటుంబ కలహాలు – 02
కొట్లాటలు – 02
మోసాలకు సంబంధించినవి – 07
మహిళా సంబంధిత సమస్యలు – 05
దొంగతనాలు – 02
రోడ్డు ప్రమాదాలు – 01
ఇతర సమస్యలు – 17
మొత్తం – 82 ఫిర్యాదులు
పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదుల పరిష్కారంలో సహాయాన్ని అందించారు.

# బాపట్ల జిల్లా పంగులూరులో బెల్ట్‌షాపులపై భగ్గుమన్న మహిళలు

## అక్రమంగా దాచిన మద్యం సీసాలను వీధిలోకి తీసుకొచ్చి దహనం
## ఇకపై మద్యం అమ్మితే ‘ ఖబడ్దార్’ అంటూ హెచ్చరిక

**బాపట్ల జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 9**

బెల్ట్ షాపులకు వ్యతిరేకంగా మహిళలు సోమవారం రాత్రి ఉద్యమించారు. ర్యాలీగా వెళ్లి బాపట్ల జిల్లా పంగులూరు మండలం కోటపాడు గ్రామంలోని బెల్ట్ షాపులపై దాడి చేశారు. అక్రమంగా దాచిన మద్యం సీసాలను బయటకు తీసుకొచ్చి వీధిలో తగలబెట్టారు. ఇకనుంచి మద్యం అమ్మితే ఊరుకునేది లేదని నిర్వాహకులను హెచ్చరిక చేశారు. మద్యం వల్ల మా కుటుంబాలు నాశనమవుతున్నాయని, కుటుంబాల్లో కలహాలు చెలరేగి భార్యాభర్తలు విడిపోతున్నారని, పిల్లల భవిష్యత్తు దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే తమ తడాఖా చూపిస్తామని మహిళలు హెచ్చరించారు. వీరికి గ్రామస్తులంతా వీధిలోకి వచ్చి మద్దతు తెలిపారు. మద్యం షాపులను నిర్వాహకులను కట్టడి చేయండి అంటూ ప్రోత్సహించారు. ఐద్వా అఖిల భారత నాయకురాలు డి.రమాదేవి సోమవారం రాత్రి కోటపాడు గ్రామంలోని దళిత కాలనీలో మహిళలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మా గ్రామంలో ఏడు బెల్ట్ షాపులు నడుస్తున్నాయని, మద్యం వల్ల మా కుటుంబాలు సర్వనాశనమవుతున్నాయని తెలిపారు. మా గ్రామంలో మద్యం అమ్మడానికి వీల్లేదని, ఇందుకోసం ఏ పోరాటానికైనా సిద్ధమేనని చెప్పారు. అనంతరం మహిళలంతా బెల్ట్ షాపులపై దాడికి కదిలారు. తొలుత దళిత కాలనీ పక్కనే ఉన్న బత్తుల కొండలు బెల్ట్ షాపుపై దాడి చేశారు. మద్యం సీసాల కోసం వెతికారు. ముందుగానే సమాచారం అందుకున్న కొండలు వాటిని వేరేచోటకు పంపాడని తెలుసుకొని మహిళలు అక్కడి నుండి ఇరగని గోవిందమ్మ బెల్ట్ షాపు వద్దకు వెళ్లారు. ఆమెతో మాట్లాడారు. పంగులూరు, ముప్పవరం బ్రాందీ షాపుల నుండి మద్యం బాటిళ్లు తీసుకొస్తున్నానని, రోజుకు పది క్వార్టర్ల మద్యం అమ్ముతున్నానని, రూ.400 ఆదాయం వస్తోందని గోవిందరమ్మ చెప్పారు. ఇక నుండి మద్యం అమ్మితే ఊరుకోబోమని మహిళలు హెచ్చరించారు. ఆ తర్వాత గ్రంధి రామారావు, గ్రంధి మహాలక్ష్మి బెల్ట్ షాపులపై దాడి చేశారు. ఈ సందర్భంగా బెల్ట్ షాపు నిర్వాహకులకు, వారికి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. మహిళలు వారి ఇంట్లోకి వెళ్లి దాచిపెట్టిన మద్యం సీసాలను, గ్లాసులను, కాళీ మద్యం సీసాలను బయటకు తీసుకొచ్చి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మద్యం వల్ల అనేక కుటుంబాలు సర్వనాశనమవుతున్నా ప్రభుత్వానికి ఆదాయం వస్తోందని మద్యం





అమ్మకాలను ప్రోత్సహిస్తోందని, మద్యం షాపుల్లో ఎమ్మెల్యేలకు కూడా వాటాలు ఉన్నాయని అన్నారు. రోజంతా కష్టపడి సంపాదించిన డబ్బులను కొందరు మద్యానికి ఖర్చు పెడుతున్నారని, అటువంటి వారి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని తెలిపారు. గంజాయిని నిలువరించేందుకు నెల్లూరు జిల్లాలో పోరాడుతున్న పెంచలయ్యను గంజాయి ముఠా దారుణంగా హత్య చేసిందని, దానిపై ఇంతవరకు ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకోలేదని అన్నారు. మద్యానికి, బెల్ట్ షాపులకు వ్యతిరేకంగా మహిళలంతా ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి తలపనేని రామారావు, సభ్యుడు గుడిపాటి మల్లారెడ్డి మాట్లాడుతూ గతంలో ఇక్కడ బెల్ట్ షాపులకు వ్యతిరేకంగా మహిళలు పోరాడారని, మరోసారి పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళలు 'బెల్ట్ షాపులను నివారించాలి, బెల్టు షాప్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి, మా ఊరికి మద్యం వద్దు, గంజాయి గుండాల దాడికి బలైన పెంచలయ్యకు జోహార్' అంటూ నినాదాలు చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్‌కు త్రుటిలో తప్పిన ప్రమాదం!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 09**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, జామర్ కాన్వాయ్ కి మంగళవారం ఉదయం త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు ఓఆర్ఆర్,ఎగ్జిట్ 17 వద్ద వేగంగా ప్రయాణిస్తున్న సమయంలో కాన్వాయ్ లోని జామర్ వాహనం టైర్ అకస్మాత్తుగా పేలిపోయిం ది. అయితే, డ్రైవర్ అప్ర మత్తంగా వ్యవ హరించి, చాకచక్యంగా వాహనాన్ని నియంత్రించడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనతో కాన్వాయ్ లోని భద్రతా సిబ్బంది, అధికారులు ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. వెంటనే స్పందించిన ట్రాఫిక్ పోలీసులు, జామర్ వాహనానికి స్టెప్నీ టైర్‌ను అమర్చి అవసరమైన మరమ్మతులు పూర్తి చేశారు. అనంతరం వాహనం తిరిగి సీఎం కాన్వాయ్‌లో చేరింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హాని జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. గతంలో కూడా సీఎం రేవంత్ రెడ్డి, కాన్వాయ్‌లో ఇలాంటి ఘటనే చోటు చేసుకోవడం గమనార్హం. ఈ ఏడాది ఏప్రిల్ 8న ఆయన హైదరాబాద్ నుంచి కొడంగల్ వెళ్తుండగా, వికారాబాద్ జిల్లా మన్నెగూడ వద్ద కాన్వాయ్‌లోని ల్యాండ్ క్రూజర్ కారు టైర్ పంక్చర్ అయి పేలిపోయింది. తాజాగా మరోసారి ఇలాంటి ఘటన జరగడంతో కాన్వాయ్‌లోని వాహనాల భద్రతపై అధికారులు దృష్టి సారించారు.



# తిరుపతిలో ఓ దారుణమైన ఘటన వెలుగులోకి వచ్చింది




**తిరుపతి నివాస్ న్యూస్ డిసెంబర్ 9**

ఎస్వీ పాలిటెక్నిక్ కాలేజీలో చదువుతున్న మైనర్ విద్యార్థినిపై ఒక ఆటోడ్రైవర్ అత్యాచారానికి పాల్పడ్డాడు అత్యాచార యత్నానికి సంబంధించిన విషయాన్ని ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించిన ఆటో డ్రైవర్ బాధితురాలు తన స్నేహితురాలితో కలిసి అలిపిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# జిపిఎస్ నిబంధన పై రైతులు ఆగ్రహం.




భట్టిప్రోలు **నివాస్ న్యూస్ ప్రతినిధి** : రైతులు పండించిన ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా మిల్లర్లకు ధాన్యాన్ని తరలించాలంటే జిపిఎస్ చేసిన ట్రాక్టర్లను మాత్రమే వినియోగించాలని ప్రభుత్వం నిబంధనలు పెట్టడం పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని దళారుల చేతికి అందకుండా ప్రభుత్వం ద్వారా ధాన్యాన్ని అమ్ముకునేందుకు ప్రభుత్వం విధించిన నిబంధనలు రైతులను ఆగ్రహానికి గురిచేస్తున్నాయి. హార్వెస్టర్లతో సేకరించిన ధాన్యాన్ని రోడ్డుకు తరలించి వారం రోజులు ధాన్యాన్ని ఎండబెట్టి అమ్ముకోవాలని రైతు ఆలోచిస్తున్న నేపథ్యంలో కాటాలు వేసిన ధాన్యాన్ని మిల్లర్లకు తరలించాలంటే జిపిఎస్ చేసిన ట్రాక్టర్ల నే వినియోగించాలని నిబంధనలు పెట్టడం విడ్డూరంగా ఉందని రైతులు వాపోతున్నారు.ప్రతి గ్రామంలో పదుల సంఖ్యలో ట్రాక్టర్లు ఉన్నప్పటికీ జిపిఎస్ చేసిన ట్రాక్టర్లు ఒకటి రెండు తప్ప మిగిలిన వారు చేయించలేదని,ఈ కారణంగా ధాన్యాన్ని మిల్లర్లకు తరలించేందుకు రైతన్నలు పడరాని పాట్లు పడుతున్నారు.

# కాటికి పోయే వయసులో ఇదేం పనిరా. మనుమరాలిపై తాత అఘాయిత్యం.20సంవత్సరాల కఠిన కారగార శిక్ష విధించిన కోర్టు...

విజయనగరం జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 9 గాజులరేగలో చోటుచేసుకున్న అమానుష ఘటన పై పోక్సో ప్రత్యేక కోర్టు కీలక తీర్పును వెలువరించింది. తన సొంత మనవరాలిపై దారుణంగా లైంగిక దాడికి పాల్పడ్డ నిందితుడు బొండపల్లి సత్యారావు (59)కి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షను విధించింది. అంతేకాకుండా ఐదు వేల రూపాయల జరిమానాను కూడా విధించింది. బాధిత బాలిక పునరావాసం కోసం ఐదు లక్షల పరిహారాన్ని ప్రకటించింది. విజయనగరం జిల్లాలో జరిగిన ఈ దారుణ ఘటన ఆగస్టు 18, 2025న వెలుగులోకి వచ్చింది. తన తాత సత్యారావు మృగంలా మారి చేసిన అఘాయిత్యం గురించి.. బాలిక తెలిసి తెలియని మాటలతో తల్లికి తెలియ జేసింది. దీంతో వెంటనే నిందితుని పై



బాలిక తల్లి మహిళా పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. మహిళా పోలీసు స్టేషన్ ఎస్ ఐ జి. శిరీష పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసి, డిఎస్పీ ఆర్. గోవిందరావు పర్యవేక్షణలో దర్యాప్తు పూర్తి చేశారు. అనంతరం నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. కేసుకు సంబంధించి కోర్టులో ఫోక్సో న్యాయస్థానం పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఖజానా రావు బలమైన వాదనలు వినిపించడంతో నిందితుడికి శిక్ష ఖరారు చేసింది న్యాయస్థానం. ఈ తీర్పు రాష్ట్రవ్యాప్తంగా బాలల పై జరిగే నేరాలకు కఠిన హెచ్చరికగా నిలుస్తుందని అన్నారు

# అమిత్ షా వర్సెస్ ఖర్గే - వందేమాతరంపై రాజ్యసభలో మాటల యుద్ధం

న్యూఢిల్లీ, నివాస్ న్యూస్ ప్రతినిధి పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా రాజ్యసభలో జరిగిన ప్రత్యేక చర్చలో వందే మాతరం గీతం ప్రాముఖ్యాన్ని హోంమంత్రి అమిత్ షా ప్రత్యేకంగా వివరిస్తూ మంగళవారం కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ గీతం 150 ఏళ్ల ప్రయాణాన్ని పురస్కరించుకుని జరిగిన చర్చపై కొన్ని పార్టీలు వ్యక్తం చేసిన అనుమానాలకు సమాధానాలిచ్చారు. అప్పట్లో వందేమాతరం పాడిన వారిని ఇందిరా గాంధీ జైలులో పెట్టారని అమిత్ షా ఆరోపించారు.

వందే మాతరం ప్రభావం ఒక్క రాష్ట్రానికే పరిమితం కాదు!

వందే మాతరం భారతీయుల దేశభక్తి భావనకు ప్రతీక, జాతీయ సంస్కృతి, జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించే అమర సృజన అని అమిత్ షా తెలిపారు. ప్రత్యేక చర్చను బంగాల్ అసెంబ్లీ ఎన్నికలతో అనుసంధానం చేయడం తప్పని స్పష్టం చేశారు. బంకిం చంద్ర చట్టోపాధ్యాయ బంగాల్‌కు చెందినవారు అయినా, వందే మాతరం ప్రభావం ఒక్క రాష్ట్రానికే పరిమితం కాలేదని చెప్పారు.

మొత్తం దేశాన్ని, విదేశాల్లోని స్వాతంత్ర్య సమరయోధులను కూడా ప్రేరేపించిందని పేర్కొన్నారు. "ఈ రోజు కూడా సరిహద్దుల్లో దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసే సైనికుల చివరి మాట వందే మాతరమే" అని అమిత్ షా అన్నారు. జాతీయ గీతం పట్ల గౌరవం పెంపొందేలా యువతకు, రాబోయే తరాలకు దీని చరిత్రను, భావజాలాన్ని అవగాహన చేయడం కీలకమని తెలిపారు. వందే మాతరం స్ఫూర్తి 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణానికి మార్గదర్శకం అవుతుందని అన్నారు.

ప్రతిపక్ష విమర్శలకు సమాధానం

ఈ చర్చను బంగాల్ ఎన్నికలతో అనుసంధానిస్తున్న ప్రతిపక్షాలపై స్పందిస్తూ, "ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారు తమ ఆలోచనను మరోసారి పునరాలోచించాలి. దేశభక్తిని రాజకీయ కళ్లజోడుతో చూడకూడదు" అని షా తీవ్రంగా విమర్శించారు. వందే మాతరం గీతం స్ఫూర్తి గతంలో అందించిన శక్తి భవిష్యత్తులో కూడా భారత అభివృద్ధికి దారితీస్తుందని అన్నారు.

బ్రిటిషర్లతో కలిసి పనిచేశారు: ఖర్గే విమర్శలు

ఆ తర్వాత కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికర్జున ఖర్గే ప్రభుత్వం, ముఖ్యంగా బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "1921లో మహాత్మా గాంధీజీ సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించగా, వేలాది మంది కాంగ్రెస్ స్వాతంత్ర్య సమర వీరులు వందే మాతరం నినాదాలు చేస్తూ జైళ్లకు వెళ్లారు. కానీ అప్పటి మీ సిద్ధాంత పూర్వీకులు ఎక్కడ ఉన్నారు? వారు బ్రిటిషర్లతో కలిసి పనిచేశారు. మీ చరిత్ర అదే" అని ఖర్గే విమర్శించారు. ప్రధాని మోదీ తరచూ తొలి ప్రధానమంత్రి



జవహర్‌లాల్ నెహ్రూపై అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని, అమిత్ షా కూడా అదే ధోరణిని అనుసరిస్తున్నారని ఆయన అన్నారు.

లోక్‌సభలో 12 గంటలపాటు సాగిన చర్చ

వందే మాతరం 150 ఏళ్ల ప్రయాణంపై లోక్‌సభలో సోమవారం జరిగిన ప్రత్యేక చర్చ దాదాపు 12 గంటలు కొనసాగింది. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని గీతం స్వాతంత్ర్య సమరంలో పోషించిన పాత్రను వివరించారు. బీజేపీ, ప్రతిపక్ష సభ్యులు పరస్పరం విమర్శలు చేసుకున్నప్పటికీ, గీతం దేశ చరిత్రలో ఉన్న ప్రాముఖ్యంపై అంగీకారం వ్యక్తమైంది.

వందే మాతరంఏ150 ఏళ్ల ప్రయాణం


1875 నవంబర్ 7న బంకిం చంద్ర చట్టోపాధ్యాయ గారు బంగదర్శన్ పత్రికలో వందే మాతరంను మొదట ప్రచురించారు. అనంతరం 1882లో ఆయన రచించిన ఆనందమఠంలో ఈ గీతాన్ని చేర్చారు. రవీంద్రనాథ్ ఠాగూర్ దీనికి స్వరపరిచారు. స్వాతంత్ర్య సమరంలో వందే మాతరం ఒక నినాదంగా, దేశాన్ని ఏకం చేసిన శక్తిగా నిలిచింది. 2024 నవంబర్ 7న 150వ వార్షికోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా వేడుకలు జరిగాయి.

18వ లోక్‌సభ 6వ సెషన్, రాజ్యసభ 269వ సెషన్‌లు డిసెంబర్ 1న ప్రారంభమయ్యాయి. డిసెంబర్ 19తో ముగియున్నాయి. ఈ నేపథ్యంలో వందే మాతరం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రత్యేక చర్చలు జరిగాయి. దేశభక్తి భావనను పునరుద్ధరించేలా పార్లమెంటు వేదికగా జరిగిన ఈ చర్చ దేశవ్యాప్తంగా దృష్టిని ఆకర్షించింది.

# పేరుకే ప్రతి సోమవారం పీజీఆర్ఎస్...?

ఏలూరు జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 9

సామాన్యునికి అందుబాటులో లేని పిజిఆర్ఎస్ ప్రోగ్రాం కోట్ల రూపాయలతో ధనికులకే...? కానీ సామాన్యులకు న్యాయం జరిగేది ఎక్కడ..? ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఒక నియంతల ప్రవర్తిస్తున్నారని మైసన్నగూడెం గ్రామానికి చెందిన గుద్దేటి భూలక్ష్మి ఆరోపిస్తున్నారు. సాయంత్రం నాలుగు గంటల నుండి 7 గంటల వరకు తమ కార్యాలయం వద్ద వేచి చేయించుకుని ... తమ సమస్యను పరిష్కరించకుండా . జంగారెడ్డిగూడెం ఎమ్మార్వోకు మైసన్నగూడెం వీఆర్వోకు కొమ్ము కాస్తూ ... వారిని కాపాడే దిశగా ఆర్డీవో వివరిస్తున్నారని. భూలక్ష్మి ఆరోపిస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా పీజీఆర్ఎస్ లో ఫిర్యాదు చేసినా కానీ తమకు న్యాయం చేయకపోగా తన కాళ్లు చెప్పులు అరిగిపోయే విధంగా తమ కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నారని. ఇప్పటివరకు సుమారుగా 70సార్లు పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేసిన కానీ తనకు తెలియకుండానే జంగారెడ్డిగూడెం ఎమ్మార్వో కార్యాలయం నుండి ఐదు సంవత్సరాల క్రితం తన సర్వే చేసిన ఫోటోలను పిజిఆర్ఎస్ వెబ్సైట్లో పొందుపరిచి ముగించేస్తున్నారని .. భూలక్ష్మి వాపోతున్నారు . (08/12/2025) కూడా పి జి ఆర్ ఎస్ లో స్థానిక జంగారెడ్డిగూడెం ఎమ్మార్వో వల్ల నాకు న్యాయం జరగపోవట్లేదని తాను చనిపోవడానికి అవకాశం కల్పించవలసిందిగా కోరుచు పి జె ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం జంగారెడ్డిగూడెం మైసన్న గూడెం గ్రామంలో ఇటీవల కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులతో చేతులు కలిపి మైసన్నగూడెం వీఆర్వో జంగారెడ్డిగూడెం ఎమ్మార్వో వారికి అనుకూలంగా గ్రామ సభ తీర్మానాలు చేసి వారికి బార్లు కట్టుకునే విధంగా కమర్షియల్ గా స్థలాలు కేటాయించారని స్థానిక మైసన్నగూడెం లో కొందరు ఫిర్యాదు చేసినట్లు ఆ ఫిర్యాదు పై సమగ్ర విచారణ జరుగుతుందని ఇంతలోనే అదే గ్రామంలో గత 50




సంవత్సరాలుగా నిలుస్తున్నటువంటి బుద్దేటి భూలక్ష్మికి తమ ఆస్తిని ఆన్లైన్ చేయకపోగా తనకు సంబంధం లేని వ్యక్తులకు ఆన్లైన్ చేసి ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టినట్లు వ్యవహరిస్తున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నవి. పి జి ఆర్ ఎస్ ప్రోగ్రాం అనేది కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ఏలూరు జిల్లా ప్రభుత్వ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు బహటంగా చెప్పుకుంటున్నారు.

# ఇండిగోలో అంతా సెట్ అయ్యింది - సర్వీసులు గాడినపడ్డాయి: సీఈఓ పీటర్ ఎల్బర్స్


న్యూఢిల్లీ, నివాస్ న్యూస్ ప్రతినిధి ఇండిగో సంక్షోభం ముగిసిందని, తమ కార్యకలాపాలు అన్నీ ప్రస్తుతం స్థిరంగా కొనసాగుతున్నాయని ఈ సంస్థ సీఈఓ పీటర్ ఎల్బర్స్? మంగళవారం తెలిపారు. ఇండిగో విమాన సర్వీసుల రద్దు వల్ల ఇబ్బందిపడిన ప్రయాణికులు అందరికీ ఆయన మరోసారి క్షమాపణలు చెప్పారు. కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నట్లు తెలిపారు.

"విమాన ప్రయాణానికి ఉన్న గొప్పదనం ఏమిటంటే, అది ప్రజలను, వారి భావోద్వేగాలను, ఆశయాలను, ఆకాంక్షలను గమ్యస్థానాలకు చేర్చుతుంది. మా కస్టమర్లు ఇలా అనేక కారణాలతో ప్రయాణానికి సిద్ధమయ్యారు. కానీ ఫ్లైట్ల రద్దుతో వారు గమ్యస్థానాలకు వెళ్లలేక, రాలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అందుకు మేము చింతిస్తున్నాం. క్షమాపణలు చెబుతున్నాం. ఇప్పుడు మా మొదటి ప్రాధాన్యత ఏమిటంటే, ఫ్లైట్లు లేక చిక్కుకుపోయిన ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చడమే. ఇందుకోసం మా ఇండిగో బృందం మొత్తం కష్టపడుతోంది." - పీటర్ ఎల్బర్స్, ఇండిగో సీఈఓ

పూర్తిగా రీఫండ్ ఇచ్చేశాం!

ఇండిగో విమానాల రద్దు వల్ల చాలా మంది టికెట్లు క్యాన్సిల్ అయ్యాయని, వారందరికీ ఇప్పటికే పూర్తిగా రీఫండ్ చేసినట్లు పీటర్ ఎల్బర్స్ తెలిపారు. అంతేకాదు వారి బ్యాగేజీని (సామగ్రి) తిరిగి అప్పగించేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే చాలా బ్యాగులు కస్టమర్ల ఇంటికి పంపించామని, మిగిలిన బ్యాగులను అతి త్వరలో డెలివరీ చేయడానికి తమ బృందం కృషి చేస్తోందని ఆయన అన్నారు.

'ఇండిగో సంక్షోభం ఏర్పడిన తరువాత క్రమంగా మా సేవలను పునరుద్ధరిస్తూ వచ్చాం. డిసెంబర్ 5న 700 విమానాలు నడిపాం. డిసెంబర్ 6న 1500 ఫ్లైట్స్, డిసెంబర్ 7న 1650 ఫ్లైట్స్, డిసెంబర్ 8న 1800 ఫ్లైట్స్, డిసెంబర్ 9న 1800 కంటే ఎక్కువ విమాన సర్వీసులను నడపగలిగాం. ఇండిగో ఇప్పుడు ఏకంగా 138 గమ్యస్థానాలకు సాధారణ విమాన సర్వీసులను తిరిగి ప్రారంభించింది. ప్రస్తుతానికి మా నెట్వర్క్ మొత్తం స్థిరీకరణ జరిగింది. వాస్తవానికి మేము డిసెంబర్ 10 నుంచి 15 మధ్యలో స్టెబిలైజ్ జరుగుతుందని మొదట్లో చెప్పాం. కానీ డిసెంబర్ 9కే మా



కార్యకలాపాలను స్థిరీకరించగలిగాం. ఇప్పుడు ప్రయాణికులు మా వెబ్సైట్లో తదుపరి సర్వీసుల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. అలాగే ఇండిగో ప్రభుత్వంతో పూర్తి సహకారంతో పనిచేస్తూనే ఉంటుంది. మేము ఈ సంక్షోభం నుంచి నేర్చుకున్న పాఠాలతో, భవిష్యత్లో ఇలాంటివి జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటాం' అని పీటర్ ఎల్బర్స్ తెలిపారు.

గత కొద్ది రోజులుగా దేశవ్యాప్తంగా ఇండిగో విమాన సర్వీసులు రద్దు, జాప్యాల కారణంగా వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీనితో డీజీసీఏ ఇండిగో సీఈఓ, సీఓఓలకు నోటీసులు జారీ చేసింది. దీనితో సోమవారం వారు డీజీసీఏకు రిప్లై ఇచ్చారు.

చాలా ఫ్లైట్స్ క్యాన్సిల్ అయ్యాయ్

ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్ ఈ విధంగా ప్రకటన చేసినప్పటికీ, మంగళవారం కూడా పలు విమాన సర్వీసులు రద్దు అయ్యాయి. దిల్లీ ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలోలో ఏకంగా 152 ఫ్లైట్లు (76 డిపార్చర్, 76 అరైవల్స్) రద్దు అయ్యాయి. బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో 58 అరైవల్స్, 63 డిపార్చర్ ఫ్లైట్స్ క్యాన్సిల్ అయ్యాయి. ఇవాళ సాయంత్రం 5 గంటల తర్వాతే తదుపరి ఫ్లైట్ సర్వీసుల అప్డేట్స్ వస్తాయని ఎయిర్పోర్ట్ అథారిటీలు తెలిపాయి.

# వేడి సాంబారులో పడి పుట్టినరోజు నాడే నాలుగేళ్ల బాలుడు మృతి

పెద్దపల్లి జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 9 గురుకుల పాఠశాలలో వంట చేస్తున్న తండ్రితో వెళ్లి, ప్రమాదవశాత్తు సాంబారులో పడిపోయిన చిన్నారి పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామంలోని గురుకుల పాఠశాలలో వంట మనుషులుగా పని చేస్తున్న మంచిర్యాల జిల్లా కోటపల్లి గ్రామానికి చెందిన మొగిలి సుధాకర్ దంపతులు పాఠశాల ఆవరణలో ఆడుకుంటూ, ప్రమాదవశాత్తు సాంబారులో పడిపోయిన సుధాకర్ కుమారుడు మోక్షిత్(4) తీవ్ర గాయాలపాలైన బాలుడిని కరీంనగర్ ఆసుపత్రికి, అక్కడినుండి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, చికిత్స




పొందుతూ మృతి చెందిన మోక్షిత్ పుట్టినరోజు నాడే బాలుడు చనిపోవడంతో గుండెలవిసేలా రోదించిన కుటుంబ సభ్యులు

# చిన్నఅప్పన్నకు రూ.50వేలు ఇచ్చా వేమిరెడ్డి

తిరుపతి నివాస్ న్యూస్ డిసెంబర్ 9 టీటీడీ నెయ్యి కల్తీ స్కాం లో అరెస్ట్ అయిన చిన్న అన్నప్పుడు ఎంపీ వేమిరెడ్డి దగ్గర పని చేసేవారని జగన్ రెడ్డి ప్రెస్మీట్ లో ప్రకటించారు. వైసీపీ హయాంలో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి టీటీడీ బోర్డు సభ్యురాలిగా ఉన్నారు. దీంతో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వివరణ ఇచ్చారు. ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చిన్న అప్పన్న అనే వ్యక్తిని తన వద్దకు పంపించి సాయం చేయాలని విజ్ఞప్తి చేశారని అందుకే రూ. 50వేలు ఇచ్చానని అన్నారు. కుటుంబానికి జరుగుబాటు లేదని తన సాయం కోసం వచ్చిన కొన్ని వందల మందికి తాను సాయం చేశానన్నారు.

ఇప్పుడు ఆ సాయాన్ని అడ్డం పెట్టుకుని తనపై నిందలు వేయడాన్ని వేమిరెడ్డి .. ఇదేం మనస్థత్వం అనిప్రశ్నిస్తున్నారు. సహాయం చేసి కూడా బండలు మోయాల్సి వస్తోంది. జగన్ మాటలు బాధ పెట్టాయని అందుకే




స్పష్టత ఇస్తున్నానని అన్నారు. అప్పన్న అనే వ్యక్తి కుటుంబానికి జరుగుబాటు లేకపోవడంతోనే తాను సేవా భావంతో రూ. 50 వేలు చెక్కు ఇచ్చానని .. అతన్ని ఎవరు పంపించారో కూడా వారికి తెలుసని అన్నారు.

అప్పన్న అనే వ్యక్తి జగన్ హయాంలో ఐదు సంవతర్సాల పాటు సలహాదారుగా ఉన్నారు. ఆ జీవోలు ఉన్నాయి. ఆయన డబ్బులు డ్రా చేసుకున్నారు. అంటే .. ఏ పాపం తెలియని .. నిరుపేద యువకుడ్ని ట్రాప్ లోకి లాగి.. అతన్ని బకరాలాగా వాడుకున్నారు. ఇప్పుడు అంతా బయటపడేసరికి.. అతన్ని జైలు పాలు చేసి.. అతనెవరో మాకు తెలియదని .. అంటున్నారు.

# 'సర్'ను అడ్డుకుంటే మా దృష్టికి తెండి.. ఉత్తర్వులిస్తామన్న 'సుప్రీం..!

న్యూఢిల్లీ, నివాస్ న్యూస్ ప్రతినిధి పశ్చిమ బెంగాల్‌తో సహా పలు రాష్ట్రాల్లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం కొనసాగుతున్నది. ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న బీఎల్వోలకు వస్తున్న బెదిరింపులపై సుప్రీంకోర్టు సీరియస్ అయ్యింది. ఓ కేసు విచారణ సమయంలో ఎన్నికల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించకపోవడాన్ని తీవ్రంగా పరిగణించాలని ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. 'పరిస్థితి మరింత దిగజారితే.. పోలీసులను మోహరించడం తప్ప వేరే మార్గం ఉండదు' అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. బూత్ లెవల్, ఇతర అధికారులను బెదిరించడం లాంటి సమస్యను పరిష్కరించేందుకు తమకు అన్ని రాజ్యాంగం పరంగా అన్ని అధికారాలు ఉన్నాయని ఎన్నికల సంఘం తెలిపింది. దీనికి సుప్రీంకోర్టు స్పందిస్తూ.. 'దీన్ని పరిష్కరించాలని, లేకపోతే ఈ పరిస్థితులు అరాచకానికి దారి తీయొచ్చు' అని పేర్కొంది.


ఇదిలా ఉండగా.. బెంగాల్‌లో ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ రివిజన్ (%ూ×=%) కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ఈసీ సోమవారం ఐదుగురు సీనియర్ అధికారులను స్పెషల్ రోల్ అబ్జర్వర్లుగా నియమించింది. ఈ ప్రక్రియలో పారదర్శకతను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా ఈసీ పేర్కొంది. రక్షణ మంత్రిత్వ శాఖలో జాయింట్ సెక్రటరీ కుమార్ రవి కాంత్ సింగ్‌ను ప్రెసిడెన్సీ డివిజన్‌కు ఎస్ఆర్వోగా నియమించింది. హోం మంత్రిత్వ శాఖకు చెందిన నీరజ్ కుమార్ బన్సోద్‌ను మెదినీపూర్ డివిజన్‌కు, సమాచార-ప్రసార మంత్రిత్వ శాఖకు



చెందిన కృష్ణ కుమార్ నిరాలాకు బుర్ద్వాన్ డివిజన్ బాధ్యతలు అప్పగించింది. ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నవంబర్ 4న ప్రారంభం కాగా.. తుది ఓటర్ల జాబితాను ఫిబ్రవరి 14న ప్రకటించనున్నారు.

# 'కొటియా' గుండెల్లో బాక్సైట్ గునపం

పార్వతీపురం : ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతంలోగల వివాదాస్పద కొటియా గ్రామాల గుండెల్లో బాక్సైట్ తవ్వకాలకు గునపం దించేందుకు రంగం సిద్ధమైంది. సుప్రీం కోర్టు స్టేటస్‌కో ఉత్తర్వులు అమలులో ఉన్నప్పటికీ గత కొంతకాలంగా ఒడిశాలోని బిజెపి సర్కార్ దూకుడు ప్రదర్శిస్తోంది. వివాదాస్పద కొటియా గ్రామాల్లోకి ఆంధ్రా అధికారులను, ఉద్యోగులను రానీయకుండా అడ్డుకుంటోంది. ఎగువ శెంబి, దిగువ శెంబి, గంజాయిబద్ర గ్రామాల్లో పుష్కలంగా ఉన్న బాక్సైట్ గనులను కొల్లగొట్టేందుకు 1,745 ఎకరాల భూములను లీజుకిచ్చింది. ఒడిశా ప్రభుత్వం ఏకపక్షంగా పొట్టంగి సమితి పరిధిలో ఉన్న బాక్సైట్ తవ్వకాలకు అనుమతి మంజూరు చేసింది. ఈ భూముల్లోనే చాలావరకు కొటియా గిరిజన గ్రామాలు ఉన్నాయి. కొరాపుట్ జిల్లా దమన్‌జోడిలో ఉన్న నేషనల్ అల్యూమినియం కంపెనీ (నాల్కో) రిఫైనరీ సామర్థ్యాన్ని 22.75 లక్షల నుంచి 32.75 లక్షల టన్నులకు పెంచాలని నిర్ణయించారు. దీనికి కావాల్సిన బాక్సైట్



ముడిసరుకును కొటియా గ్రామాల నుంచి తరలించేందుకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు బాక్సైట్ తవ్వకాలకు దిలీప్ బిల్డ్ కాన్ లిమిటెడ్ అనే ప్రైవేట్ సంస్థకు 50 సంవత్సరాల లీజుకు అనుమతి మంజూరు చేసింది. వచ్చే నెల నుంచి బాక్సైట్ తవ్వకాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఒడిశా అధికారులు, పోలీసులు వ్యూహాత్మకంగా ఎపి అధికారులను కొటియా గ్రామాల్లోకి అడుగు పెట్టనీయకుండా దౌర్జన్యానికి దిగుతున్నారు.


# ప్రధాని మోడీ క్షమాపణ చెప్పాలి : మమతాబెనర్జీ

కోల్‌కతా :నివాస్ న్యూస్ ప్రతినిధి వందేమాతర గేయ రచయిత బకించంద్ర ఛటోపాధ్యాయని పార్లమెంటులో 'బంకిం దా' అని పిలిచి ప్రధాని మోడీ ఆయనను అవమానించారు. ఆయనను అవమానించినందుకు ప్రధాని మోడీ దేశానికి క్షమాపణలు చెప్పాలని పశ్చిమబెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ డిమాండ్ చేశారు. ఆమె కూచ్ బెహార్ జిల్లాలో జరిగిన ర్యాలీలలో ప్రసంగిస్తూ.. 'దేశం స్వాతంత్ర్యం సాధించే సమయానికి ప్రధాని పుట్టలేదు. అయినప్పటికీ బెంగాల్‌లోని సాంస్కృతిక చిహ్నాలలో ఒకరిని ఉద్దేశించి సాధారణంగా ప్రసంగించాలని ఎంచుకున్నారు. మీరు అతనికి ఇవ్వాల్సిన కనీస గౌరవం కూడా చూపించలేదు. దీనికి మీరు దేశానికి క్షమాపణ చెప్పాలి' అని ఆమె డిమాండ్ చేశారు.కాగా, సోమవారం వందేమాతరం గేయం 150వ వార్షికోత్సవం సందర్భంగా పార్లమెంటులో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ప్రధాని మోడీ లోక్‌సభలో మాట్లాడుతూ ఆ గేయ రచయిత బకించంద్ర ఛటోపాధ్యాయని బంకిం దా అని సంబోధించారు. దీనికి సభలోనే టిఎంసి ఎంపి సౌగత రారు వ్యతిరేకించారు.



# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక



సంపుటి : 02 సంచిక : 17 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, బుధవారం.10 .12.2025 పేజీలు : 7 వెల : రూ.4













